

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# దంచి కొట్టిన వాన..

-పొంగిపొర్లిన వాగులు..వంకలు
-ఇండ్ల నుంచి బయటికి రాని జనం



వికారాబాద్‌లో జలమైనల రోడ్లు

**వికారాబాద్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**
గత కొన్ని రోజులుగా వరుణుడి కోసం రైతులు ఆకాశం వైపునకు ఆశగా ఎదురు చూశారు. వేసిన పంట మొక్కలు ఎండు ముఖం పట్టడంతో వరుణుడు కరుణిస్తే గాని పంటలు పండేవి కష్టమని రైతులు ఆందోళన చెందారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు ఆనందపడ్డారు. సోమవారం భారీ వర్షం కురవడంతో ఇక చాలు వరుణ దేవుడా..అంటూ రైతులు, ప్రజలు వరుణుడి ప్రతాపాన్ని తాళలేకపోయారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వికారాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షం కురిసింది. దీంతో ధారూరు మండల పరిధిలోని కోటపల్లి ప్రాజెక్టు అలుగు దాటి ప్రవహించడంతో అటుగా వెళ్ళే గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. దోర్నాల్ బ్రిడ్జీ వద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో దోర్నాల్, నాగారం, స్టేషన్ ధారూరు గ్రామాల ప్రజల రాకపకలు నిలిచి పోయాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివసాగర్ చెరువు అలుగు దాటి ప్రవహించడంతో ధాన్నారం వద్ద వాగు రోడ్డు పై నుంచి ఉధృతంగా ప్రవహించింది. దీంతో అటుగా వెళ్ళే గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచి పోయాయి. తరిగోపుల, జైదుపల్లి రైల్వే అండర్ బ్రిడ్జీల వద్ద వాగులు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మోమిన్‌పేట్ మండలం కేసారం రైల్వే అండర్ బ్రిడ్జీ వద్ద వరధ నీరు పెద్ద ఎత్తున ప్రవహించడంతో ఆర్టీసీ బస్సు, ఇతర వాహనాలు నిలిచి పోయాయి. ఇది గమనించిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా గట్టుకు తరలించారు. దీంతో జేసీబీ సహాయంతో ఆర్టీసీ బస్సును పైకీ లాగారు. నియోజకవర్గంలో భారీ వర్షం కారణంగా ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద పోలీసులు, ఇతర అధికారులు అటుగా ప్రజలు వాగులు దాటకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. నియోజకవర్గ పరిధిలో భారీ వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.




గోధంగూడ రైల్వే అండర్ బ్రిడ్జీ వద్ద వరద నీటిలో చిక్కుకున్న ఆటో

## యువకుడి హత్య ...చెరువులో దొరికిన మృతదేహం

**షాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** యువకుడిని హత్య చేసి,శవాన్ని గోనె సంచిలో వేసి మూటకట్టి చెరువులో పడేసిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... సోమవారం ఉదయం హైతాబాద్ చెరువులో ఓ గెనె సంచి నీటిపై తేలియాడుతూ కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గోనె సంచిని బయటకు తీయగా అందులో యువకుడి మృతదేహం బయటపడింది. శవాన్ని పరిశీలించగా ఆ యువకుడి తలపై కొట్టి, కాళ్లు, చేతులు తాళ్లతో బిగించి, నడుముకు బండరాయిని కట్టి గోనె సంచిలో వేసి చెరువులో పడేసినట్లు గమనించారు. మృతి చెందిన యువకులు సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన కుమ్మరి విఠలయ్య కుమారుడు ప్రవీణ్(31)గా గుర్తించారు. అదే గ్రామానికి చెందిన మమత ఆమె కుటుంబ సభ్యులు ప్రవీణ్‌ను హత్య చేసి ఉండవచ్చునని మృతుని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుని తమ్ముడు కుమ్మరి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైతులను అలా మురిపించి...
# ఇలా పడిపోయిన టమాట ధరలు

-వేసవిలో రెండు మాసాలుగా భారీగా పెరిగిన ధరలు
-సెప్టెంబర్ మొదటి వారంలో బాక్స్ 100 నుంచి 200లకు పడిపోయింది
-ఇతర ప్రాంతాల నుంచి టన్నుల కొద్ది దిగుమతి
-మళ్లి లబోదిబోఅంటున్న రైతులు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ సెప్టెంబర్ 4(ప్రభాతవార్త)**
ఆకాశాన్ని అంటుకున్న టమాట ధరలు గత వారం రోజులుగా ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.మళ్లి టమాట ధరలు బాక్స్ 100 రూపాయాల నుంచి 200 వందలకు పడిపోతున్నాయి. రెండుమాసాలుగా భారీగా పెరిగిన టమాట ధరలు ఆగస్టు చివరి వారం నుంచి నెమ్మదిగా తగ్గుతు వస్తున్నాయి. జూను మొదటి నుంచి వరసగా పెరుగుతు వచ్చిన టమాట రేట్లు రైతులను సంతోషానికి గురిచేశాయి.సంవత్సరం పోడవున టమాట ధరలు పెద్దగా రాక పోవడంతో గత ఏడాది అనేక మంది రైతులు టమాట పంట వేయడానికి పెద్దగా అశక్తిని చూపి ంచక పోవడంతో ఈ సంవత్సరం టమాట ధరలు వేసవి కాలంలో రెండునుంచి మూడు మాసాల పాటు ధరలు అధిక మొత్తంలో పెరగడంతో వినియోగదారులు టమాట రేట్లతో మార్కెట్ల వద్ద ఉలికిపాటుకు గురయ్యారు. గత పది ఇరువై సంవత్సరాలుగా ఎన్నడు లేని విదంగా టమాట ధరలు బాక్స్ 3400 వందల వరకుపెరగడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతంఒక సారిగా టమాట సేకరణ కోసం చేసిన ప్రయత్నాలు పలించకపోవడంతో రేట్లు వరసగా పెరుగుతునే వచ్చాయి.ఆగస్టు చివరలో మాత్రం టమాట ధరలు వరసగా తగ్గడంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతోపాటు వినియోగదారులు కాస్త ఊపిరి పిల్చుకున్నారు.ప్రతియేటా వేసవి కాలంలో టమాట ఎండలకు పెద్దగా క్రాప్ రాక పోవడంతో టమాట పూత రాలడం ఎండలకు రక రకాలుగా తెలుగుళ్లు వ్యాపించడం వంటివి రావడంతో టమాట దిగుబడులు పూర్తిగా తగ్గడంతో ప్రతి సంవత్సరం టమాట రేట్లు పెరుగుతు వస్తాయి.కాని ఈ ఏడాది మాత్రం అనువు హ్యాంగా టమాట రేట్లు మూడు నుంచి నాలుగు రేట్లు పెరగడంతో టమాట పండించిన రైతులు లక్షాది కారి నుంచి కోటిశ్వరులుగా మారారు. రంగారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం కొని న్న ప్రాంతాల్లోనే టమాట పండించారు. వేసవిలో వేడిగాలులు భారీగా వడగండ్ల వర్షానికి కొన్ని మండలాలోని గ్రామాల్లో భారీగా టమాట పంటలు నేల కొరిగాయి. ప్రతి యేటా అతివృష్టి అనావృష్టి కారణంగా జిల్లా వ్యాప్తంగా కూరగాయ రైతులు వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.ఈ ఏడాది రైతులు టమాట పంటపై అధిక శ్రద్ధ వహించి అధిక మొత్తంలో ఉమ్మడి జిల్లాలో వందలాది ఎకరాల్లో టమాట పంటను వేయడంతో మార్కెట్లకు జిల్లా నుంచి అధికమొత్తంలో తరలిస్తున్నారు.హైదరాబాద్‌లో ప్రధాన మార్కెట్లు గుడిమల్కాపూర్, మాదన్నపేట , మిర్యాలమండి,ఎల్‌బినగర్‌లోని ఎన్టీర్‌మార్కెట్ శంషాబాద్ ఇలా నగర శివారులో కూరగాయాల మార్కెట్లు కొనసాగుతు న్న విషయం అందరికి తెల్సిందే. ఈ మధ్య కాలంలో నగర శివారుల్లో కొన్ని కొత్తగా చిన్న చితక కూరగా యాల మర్కెట్లు వెలుసుతున్నాయి. గతంలో తెలుగుదేశం హాయంలో ఏర్పాటు చేసిన రైతు బజార్లు కూడా పనిచేస్తున్నాయి.ఈ మర్కెట్లకు తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రా నుంచి కూడా టమాట దిగుమతులు అవుతున్నాయి.కర్ణాటక రాష్ట్రంలో పలు ప్రాంతాలనుంచి ప్రతి యేటా టమాట పెద్ద మొత్తంలో నగరానికి తరలిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూల్, కుప్పం, మదనపల్లితోపాటు ఆయా పక్క ప్రాంతాల నుంచి భారీగా టన్నుల కొద్దిగా టమాట సరపరా చేస్తున్నారు.దేశ వ్యాప్తంగా కూడా ఈ సంవత్సరం టమాట పంట అనుకున్నంతగా దిగుబడులు రాకపోవడంతోనే టమాట రేట్లు భారీగా పెరిగాయని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.రెండు మాసాలు టమాట పంట తనకు తానే పెద్ద దిక్కు అన్నట్లుగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అనునిత్యం పెద్దగా హాల్ చల్‌గా మారిన టమాట ధరలు గతపదిరోజులుగా తగ్గు ముఖం పట్టాయి.ఇక టమాట పంటను గత మూడు మాసాల నుంచి రైతులు పెద్ద మొత్తంలో వేశారు. దీంతో మరో నెలలో టమాట పరిస్థితి మరింత దయనీయంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.ఇప్పటికే కూరగాయాల మార్కెట్లలో టమాట అమ్మకాలు పూర్తిగా నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# 29 గ్రామాలకు ఒక్కటే మీసేవ

-అందుబాటులో లేక అల్లాడుతున్న మండల ప్రజలు
-పహణీలు సైతం మీసేవకే వెళ్లాలి
-సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి

**మొయినాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని 29 గ్రామాలకు ఒక్కే ఒక్క మీసేవా ఆ మీసేవ మొయినాబాద్ మండలానికి దాదాపు 9 కిలో మీటర్ల దూరం, పోడానికి సమయానికి బస్సులు, ఆటోరిక్షా, ఏది అందుబాటులో లేక మొయినాబాద్ మండల ప్రజలు అల్లాడుతున్నారు, ఈ సమస్య గత కోన్ని సంవత్సరాలుగా ములుగుతున్నా, అధికారులు, నాయకులు మాత్రం ఏవరు చోరవతీసుకోకుండా, ప్రజల అవస్దలను గాలికి వదిలేయడం మండల ప్రజలకు తీవ్రమైన ఆవేదనకు గురి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వానికి ప్రజలు ఏ విధమైన అర్జీ పెట్టుకోవాలన్నా, ఆన్‌లైన్ ధరఖాస్తులే చేసుకోవాలి, ప్రతిది ప్రభుత్వం ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకోమనడం, మొయినాబాద్ మండల ప్రజలకు మాత్రం శనిగా మారిందనడానికి ఎలాంటి సందేహం లేదు, ధరణితో నిత్యం తలబట్టుకుంటున్న రైతులు సైతం వారి భూమి యొక్క వివరాలు సరిచేసుకోవడానికి కావాల్సిన పహణీలు సైతం మీసేవలో ధరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ఉందని రైతులు ఎన్నిమార్లు మాకు మండలాకి దూరంగా ఉన్న మీసేవకు వెళ్ళడం ఎంతో కష్టంగా మారిందని, తలబట్టుకున్నా, ఏ అధికారులు, లేదా, నాయకులు చోరవ తీసుకోని మీసేవలను ఏర్పాటు చేయడం లేదు, మొయినాబాద్ మండలానికి కనీసం 4గు మీ సేవలు ఉండాల్సింది, కాని ఉన్నది ఒక్కటి, అధికూడ మండలానికి చాల దూరంలో ఉండడం మండల ప్రజలకు ఒక పరీక్షా లా మారిందని మండల ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు, లేదంటే ఒకే మీసేవతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం తో పాటు, ప్రభుత్వాలు ఇచ్చే పథకాలకు ధరఖాస్తు చేసుకోవడం గండంలా మారిందన్నారు, ఒక్క మీసేవ వద్ద ప్రజలు పెద్ద ఎత్తున లైన్‌లో నిలబడటం, గంటల కొద్ది సమయం వృదాకావడం మండల ప్రజల కష్టాలు ఎవరు పట్టించుకోవడం లేదని, కనీసం జిల్లా కలెక్టర్ అయిన మా మండల సమస్యలను పట్టించుకోని, వెంటనే కోత్తగా మీసేవలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అటెండెన్స్ యాప్ ద్వారానే ఉద్యోగులకు జీతాలు

-కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
అటెండెన్స్ యాప్ ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించబడతాయని,ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వాయించరాదని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణికి ముందు జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. .అధికారులందరూ తమ సిబ్బంది యొక్క హాజరును అటెండెన్స్ యాప్ ఆధారంగా ప్రతిరోజు నమోదు చేయాలన్నారు.అటెండెన్స్ యాప్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని అటెండెన్స్ యాప్ హాజరు నమోదు ఆధారంగానే జీతాలు చెల్లించబడతాయని ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.జిల్లా అధికారులు అందరూ తమ అధీనంలోకి జిల్లా, మండల గ్రామ పంచాయతీస్థాయి కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులు అందరూ ఓటర్లుగా నమోదై ఉండేటట్లు ఓటర్ల అవగాహన వేదిక (విఎఎఫ్) నిర్వహించి ఇప్పటి వరకు ఎవరైనా ఓటరుగా నమోదు కాకుంటే వెంటనే నమోదు చేయించాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఓటరుగా నమోదు అయ్యేటట్లు చూసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజల నుండి వివిధ సమస్యలపై 50 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా వచ్చిన ఫీర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,లింగ్యా నాయక్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో వంటగదులు ఏర్పాటు చేయాలి

-సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ డిమాండ్

**మేడ్చల్, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో వంటగదులు లేక మద్యాహ్న భోజన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వంట చేస్తున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ అన్నాడు. మేడ్చల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వానకు వచ్చిన నీటి మద్యలో సోమవారం షెడ్డు కింద వంట చేస్తూ దీన పరిస్థితిలో కార్మికులు పడుతున్న ఇబ్బందులకు స్పందించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణను అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ పాఠశాలల్లో వంట షెడ్లను ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమని ఆరోపించాడు. పేద పిల్లలు చదువుకునే పాఠశాలల్లో వంట గదులు లేక పోవడంతో పాటు మంచినీటి వసతి కూడ లేకపోవడం దారుణమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశాడు. వసతులు లేక సంవత్సరాల నుండి మద్యాహ్న భోజన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నాడు. అంతే కాకుండ గత నాలుగు నెలల నుండి భోజన బిల్లులు రాక, పెండింగ్ బిల్లులతో పాటు పెరిగిన ధరలకు పోటీ పడలేక దుకాణాల్లో మద్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి వంట చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపాడు. చేసేదేమి లేక బంగారాన్ని సైతం కుదువపెట్టి కూరగాయలు, సామాగ్రి తెచ్చి వంట చేసి పెడుతున్నారని ఆరోపించాడు. వెంటనే పెండింగ్ బిల్లులను అందజేసి, శిథిలావస్థలో ఉన్న వంట గదులను బాగు చేసి, లేని చోట్ల కొత్తవి నిర్మించాలని డిమాండ్ చేశాడు, అదే విదంగా అధికారులు,మంత్రి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని లేని ఎడల సిఐటియు ఆందోళన చేస్తుందని ఆయన హెచ్చరించాడు.



మేడ్చల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నీటి మద్యన వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

## కాంగ్రెస్‌కు భారీ షాక్...

- బిఆర్ఎస్‌లో చేరిన ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు,నాగన్‌పల్లి గ్రామస్థులు



బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌కు పలువురు కౌన్సిలర్లు,నాగన్‌పల్లి గ్రామస్థులు,వార్డు సభ్యులు షాక్ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ నుండి జిల్లా అధికార ప్రతినిధి కొంద్రు ప్రవీణ్,ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు మోహన్ నాయక్,నరాల విశాలసాగర్, నాగన్‌పల్లి వార్డుసభ్యులు లింగస్వామి,పెద్దగారి సునీతశ్రీరామ్, గ్రామస్తులు బీరప్ప,సతీష్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిల సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో ఎంపిపి కృపేష్,మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు,నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,నాయకులు చెరుకూరి రవీందర్ తదితరులున్నారు.

## నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం : డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి పేర్కొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల-2023 సన్మాన కార్యక్రమంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగ జిల్లాలో 64మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగ అన్ని కేటగిరిలలో గుర్తించటం జరిగిందని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే కార్యక్రమానికి ఉత్తమ ఉపాధ్యాయులుగ ఎంపికైన గుర్తించబడిన అవార్డులు పొందే ఉపాధ్యాయులు, అన్ని సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఇఓ విజయకుమారి కోరారు.

## ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :**
ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టవద్దని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ఫిర్యాదులను సమర్పించడానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జాప్యం లేకుండడా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 250 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



ధరఖాస్తును స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి.

### మేడ్చల్ కలెక్టరేట్‌లో..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 135 (ఆర్జీలు) ఫిర్యాదులు,ధరఖాస్తులు,వినతులు అందినట్లు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ పేర్కొన్నారు. ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించటానికి దృష్టి సారించాలని జిల్లా అధికారులకు ఆమె సూచించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కోసం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ప్రజలు ఎంతో నమ్మకంతో ఆర్జీలు అధికారులకు ఇవ్వటానికి విచ్చేస్తారని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఆర్జీదారులకు స్పష్టమైన సమాచారం కూడ సంబంధిత అధికారులు అందించాలని డిఆర్ఓ హరిప్రియ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, పలువురు జిల్లా స్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించి మాట్లాడుతున్న డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు

# బోనాల ఉత్సవాలలో మంత్రి మల్లారెడ్డి, ఎంపీ క్రిష్ణయ్య



పోచారంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, రాజ్యసభసభ్యులు ఆర్.క్రిష్ణయ్య తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
పోచారం పట్టణంలో జరిగిన బోనాల ఉత్సవాలలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, రాజ్యసభ్యులు- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్యలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, ఫలహారంబండి నిర్వహకులు వారిని శాలువాలతో సన్మానించారు. నూతనంగా పోచమ్మ, మహంకాళీ, మైసమ్మ అమ్మవార్ల దేవాలయాలను నిర్మించి ప్రజలు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవతలకు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేధ్యం సమర్పించారు. ఈసందర్భంగా ఎస్‌వైఆర్ పౌండేషన్ చైర్మన్ సామల యాదరెడ్డి, కార్యదర్శి సామల సందీప్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. బ్యాండ్‌మేళాలు, యువకుల నృత్యాలతో ఘనంగా అమ్మవారికి తొట్టెలను సమర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం వైస్‌చైర్మన్ బద్దం అనంతరెడ్డి, కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు అక్రమ అలీ, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్మోహన్‌రెడ్డి, యువజన సంఘాల సభ్యులు, ఎస్‌వైఆర్ పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీనాభిశిల ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానం

**-సల్వేంద్రి గూడలో ఈ నెల9 నుండి ప్రారంభం**

**-విజయవంతం చేయాలని గ్రామస్థుల పిలుపు**



బొడ్రాయి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపుఇస్తున్న సర్పంచ్, తదితరులు

**నందిగామ సెప్టెంబర్4, ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సల్వేంద్రిగూడ గ్రామంలో ఈ నెల 9 నుండి 10వ తేది వరకు నిర్వహించే శ్రీనాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. 9న శనివారం ఉదయం శ్రీమహా గణపతి పూజ ,11 గంటలకు నాభిశిలా దేవతకు అభిషేకం, 10వ తేదిన ఆదివారం ఉదయం గణపతి హోమం, నవగ్రహ వాస్తు హోమం, శాంతి హోమాలు, ప్రధాన దేవతా హోమం, పూర్ణాహుతి, 12గంటలకు నాభిశిల వద్ద పూజాధికార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు కన్నుల పండువగా సాగే ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఆహ్వానిస్తున్న వారిలో మాజీ ఉప సర్పంచ్ తోట మహేందర్, యాదయ్య, తదితరులున్నారు.

## హక్కుల సాధనకు స్వర్ణకారుల నిరాహార దీక్ష



ఒకరోజు నిరాహారదీక్షలో కూర్చున్న స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఆమనగల్లు స్వర్ణకారుల సంఘం ఒకరోజు నిరాహారదీక్షలో పాల్గొన్నారు. స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి కాసోజు రాము, సహాయ కార్యదర్శి రామాచారి, కార్యవర్గ సభ్యులు కాసోజు జగదీశ్వరచారి, రాఘవేందర్‌చారి, శేఖర్‌చారిలు దీక్షలో కూర్చున్నారు. రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాపార్కు వద్ద ఏర్పాటు చేసిన ఒకరోజు నిరాహారదీక్షకు వీరంతా మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ధీక్షను ప్రారంభించారు. ఈసందర్భంగా రాము మాట్లాడుతూ కార్పోరేట్ జ్యూవేలరి షాపుల మూలంగా గ్రామాల స్వర్ణకారుల ఉపాధికి ఆటంకం ఏర్పడిందన్నారు. స్వర్ణకారులకు చేయూతనందించేందుకు ప్రభుత్వం తగిన విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న 5మెన్ కమిటీ రిపోర్టును యధాతథంగా అమలు చేయాలన్నారు. తమిళనాడు రాష్ట్ర మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కాసోజు రాము డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు ప్రాంతాల స్వర్ణకారులు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు అభినందన



చైర్మన్ గోలిని సన్మానిస్తున్న అర్జున్‌రావు, అనంతరెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం ఆమనగల్లు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, మండల పరిషత్ వైస్ చైర్మన్ జక్కు అనంతరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గోలి నివాసానికి వెళ్ళి సన్మానించారు. పూల బోకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీకి గోలి అందించిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం తగిన పదవి అప్పగించిందని కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గండికోట శంకర్, మండల ఉపాధ్యక్షుడు పరమేశ్, ఉపసర్పంచ్ ప్రశాంత్, కృష్ణ, రాములు, తిరుపతి, బాబు, కృష్ణ, విజేందర్ తదితరులు ఉన్నారు.

## గిరిజన తండాలకు మహర్ధశ

**-ప్రారంభానికి సిద్ధమవుతున్న జీపి భవనం**

**-చరిత్ర సృష్టించనున్న సిడి తండా గ్రామపంచాయతీ**

**నందిగామ సెప్టెంబర్4, ప్రభాతవార్త :** ఎన్నో ఎళ్ల నుండి ఎదురు చూసిన మా తండాలో, మా రాజ్యం కళ నేరవేరబోతుంది. మారుమూల గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. నందిగామ మండలంలో కొత్తగా అవిర్భవించిన చాకలిధని గుట్ట తండాకు ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ప్రత్యేక చోరవతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇరుకు గదిలో సమస్యలతో సతమతమవుతున్న గ్రామపంచాయతీని అందరికి సౌకర్యంగా ఉండేలా జెపి దర్గా వెళ్లే దారిలో నిర్మాణం చేపట్టిరు. పట్టువీడని విక్రమార్కుడిలా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ అహర్నిశలు శ్రమించి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి చేశారు. అన్ని మౌలిక వసతులతో నిర్మించి ప్రారంభానికి ముస్తాబు చేస్తున్నారు. సర్పంచ్ కోరిక మేరకు నూతన గ్రామపంచాయతీ భవనం నుండి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయం వరకు ఇటివలే ఎమ్మెల్యే సిసి నిర్మాణ పనులకు నిధులు కేటాయించారు. అభివృద్ధికి కెరాఫ్ అడ్రాస్‌గా నిలిచిన ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అండదండలతో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కారం మరువలేనిదని సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రారంభానికి ముస్తాభవుతున్న చాకలిధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ భవనం

# ముస్తాబైన మాడల్ గ్రంథాలయం

**-రూ.1.25 కోట్లతో పనులు**

**-ఆధునిక సేవలు లభ్యం**

**-విద్యార్థులకు వరంలా నూతన లైబ్రరీ**

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో నిర్మిస్తున్న మాడల్ గ్రంథాలయం భవన నిర్మాణ పనులు చకాచకా పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధం అయింది. జవహార్ ఆంధ్ర గ్రంథాలయం భవనం పూర్తిగా శిథిలావస్తుకు చేరడంతో నూతన భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిల కృషితో మాడల్ గ్రంథాలయం ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పాత భవనాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలో అన్ని హంగులతో కొత్త భవనం నిర్మించారు. అందుకు కోటి నిధులు మంజూరయ్యాయి. దీంతో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు పనులకు శంఖుస్థాపన చేశారు. మాడల్ గ్రంథాలయ భవనం నిర్మాణ పనులు శరవేగంగా జరగగా, చివరిలో నిధుల కొరత ఏర్పడింది. దీంతో అదనంగా మరో 25లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశారు. దీంతో మాడల్ గ్రంథాలయ భవనం నిర్మాణ పనులు 1.25 కోట్ల నిధులతో నిర్మితమైంది. రెండు అంతస్థుల భవనం నిర్మించారు. పాఠకులకు కావలసిన విధంగా విశాలమైన గదులు, ఇంటర్‌నెట్ సదుపాయంతో కంప్యూటర్‌ల, కార్యాలయం గదులు, వాస్‌రూంలు, ప్రహారీ గోడ నిర్మించారు. ఆధునిక, సాంకేతిక పద్దతిలో సేవలందించేందుకు కావలసిన అన్ని హంగులు మాడల్ గ్రంథాలయంలో లభించే విధంగా భవనాన్ని తీర్చిదిద్దారు. రంగులు వేసి ప్రారంభోత్సవానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చకచక జరిగిపోతున్నాయి. పరిసరాలను చదును చేసి శుభ్రం చేశారు. త్వరలోనే మంత్రుల చేత ఆమనగల్లు మాడల్ గ్రంథాలయాన్ని ప్రారంభించనున్నారు.



ప్రారంభోత్సవానికి సిద్ధమైన మాడల్ గ్రంథాలయం

# అందరికీ అండగా ఉంటా : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి సమస్యలను విన్నవిస్తున్న భాదితులు

**యాచారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అర్హులైన పేద, వికలాంగులందరికీ తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొనా న్నరు. సోమవారం ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని చిన్న తుండ్ల గ్రామానికి చెందిన బత్తుల శ్రీను, దార రామచంద్రయ్య, మస్కు అభిషేలు ఎమ్మెల్యేను కలిసి ఆదుకోవాలని వినతిపత్రాలు అందజేశారు. బత్తుల శ్రీనుకు గత పదేళ్ల క్రితం రెండు కాళ్లు పోయాయని, దార రామచంద్రయ్య పక్షవాతంతో భాదపడుతుండగా మస్కు అభిషేక్ ప్రమాదవశాత్తు ఒక కాలును కోల్పోయాడు. వీరందరికీ నేటికీ ఆసరా ఫించన్ రాకపోవడంతో ఎమ్మెల్యేను కలిసి సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సమస్యలను ఆలకించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తక్షణమే స్పందిస్తూ రామచంద్రయ్యకు పెన్షన్, ద్విచక్రవాహనం, బత్తుల శ్రీనుకు ద్విచక్రవాహనం, అభిషేక్‌కు దళితబంధు, ద్విచక్రవాహనం అందజేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి గ్రామానికి చెందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ సెక్రటరీ మస్కు రూపేందర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపు ప్రారంభం

**తలకొండపల్లి సెప్టెంబర్4, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపుని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు లైసెన్స్ కావలసిన వారు ఆధార్ కార్డు, పదవ తరగతి మోమో జిరాక్స్‌లని నిర్వాహకులకి అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ....కల్వకుర్తి నియోజకవర్గంలోని యువతని ప్రోత్సహించేందుకు వారికి ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్‌లను ఇప్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మరియు పెద్ద గ్రామపంచాయతీలలో ఈ క్యాంపులని యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తారని తెలిపారు. కల్వకుర్తిలో పెద్దఎత్తున మధ్యాహ్నానికే 1200కిపైగా అప్లికేషన్‌లు అందాయని తెలిపారు. నెల రోజుల పాటు నియోజకవర్గంలో ఈ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్, గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు శ్రీశైలం, వెంకటయ్య, సీనియర్ నాయకులు డేవిడ్, చంద్రారెడ్డి, భాస్కర్ ,దాస్య నాయక్, వెంకటేష్, బాలకృష్ణ, కిషోర్, కుమ్మరి జంగయ్య, కిషన్, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ శివ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పర్వేందర్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఆరీఫ్, జనర ల్ సెక్రెటరీ గోపి నాయక్, యూత్ అధ్యక్షుడు సాయినాథ్, గణేష్ నాయక్, శ్రీను నాయక్, శివరాజ్ గౌడ్, వెంకటేష్, రామ్ లక్ష్మణ్, యాదగిరి, భరత్ రెడ్డి, యాదయ్య, విజయ కుమార్, శివ, లక్ష్మణ్ నాయక్, బాలు నాయక్, కళ్యాణ్ నాయక్, పాల్గొన్నారు.




## నందివనపర్తిలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ ఎన్నిక



నందివనపర్తిలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ ఎన్నికలో పాల్గొన్న నాయకులు

**యాచారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాచర్ల వెంకటేశ్వర్లు, మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్‌రెడ్డి, మంఖలా దాసులు పాల్గొని మాట్లాడుతూ పార్టీ బలోపేతం చర్చించారు. రాబోయే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని, కార్యకర్తలంతా మనోధైర్యంతో మొక్కవోణి దీక్షతో అధికార పార్టీ ఆగడాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై యుద్ధం చేయాలని కార్యకర్తలకు మల్‌రెడ్డి రంగారెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమలో నర్రె శ్రీశైలం, ఎండి సాజిద్, నర్రె భాష, ఎండి షహీద్, ముచర్ల యాదగిరి, తెలుగుమళ్ల ప్రశాంత, సామ మధు, శివలింగాచారి, కొండాపురం శ్రీకాంత్, నిట్టి పర్వతాలు, ముచ్చర్ల జంగయ్య, బాబర్, సామ రాములు, ఇజమళ్ల దాసు, కొండాపురం యాదయ్య, గునమోని యాదయ్య, మంగలి మల్లయ్య, పంది రాములు, ములి రాజు, గుండ్రపల్లి వెంకటేష్, కందికంటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ట్రస్ట్ ఆర్థిక సాయం



ఫకీర్‌టెక్యాలో మృతుని భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న వార్డుసభ్యులు పవన్‌నాయక్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మూడావత్ బలరాంనాయక్, బాణావత్ రాములు కుటుంబాలకు మంత్రిమల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఆర్థికసాయం చేశారు. ఇద్దరు చనిపోయిన విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన స్పందించి ట్రస్టు ద్వారా పదివేల రుపాయలు పంపించారు. ఈమేరకు సోమవారం వార్డుసభ్యులు-మండల బీఆర్ఎస్ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు వర్త్య పవన్‌నాయక్, వార్డుసభ్యురాలు గుగులోత్ కాంతమ్మల చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఇద్దరి కుటుంబాలకు పదివేల నగదును ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనకూర్తి అర్జున్, గ్రామ బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మలోత్ సురేశ్‌నాయక్, నాయకులు వర్త్య తులసీరామ్, గుగులోత్ సుమన్‌నాయక్, మల్లారెడ్డి ట్రస్ట్ ప్రతినిధి వేణుగోవిందుడు పాల్గొన్నారు.

## గూడ్స్ వాహనం ఢీకొని యువకుడు మృతి

**మొయినాబాద్, సెప్టెంబర్4, ప్రభాతవార్త :** గూడ్స్ వాహనం డ్రైవర్ తన వాహనాన్ని అజాగ్రతగా అతివే గంతో నడుపడం మూలంగా ఓ యువకుడి నిండు ప్రాణాన్ని బలిగోన్న సంఘటన మొయినాబాద్ మండల పరిధిలోని గండిపేట్ చౌరస్తా, అజీజ్‌నగర్ రెవెన్యూలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ...ఉదయం 8గంటల సమయంలో వికారాబాద్ జిల్లా దుధ్యాల్ మండల పరిధిలోని పోలపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ (21) తన వైట్ స్కూటి (టిఎస్7జెవి5358) పై నార్సింగ్ నుండి అజీజ్‌నగర్ వస్తుండగా గండిపేట చౌరస్తా వద్దకు రాగానే, గూడ్స్ వాహనం (టిఎస్13యూసి3153) అనే వాహనాన్ని అజాగ్రాత్తగా అతివేగంతో వచ్చి ఎదురుగా వస్తున్న స్కూటిని ఢీ కోట్టడంతో వెంకటేష్ కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయి యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసుల తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోలి శ్రీనివాస్ రెడ్డికు అభినందనలు వెల్లువ



**తలకొండపల్లి సెప్టెంబర్4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డికి ఇటివల ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంతో సోమవారం ఆయన స్వగృహంలో జర్నలిస్టులు కలిశారు. తలకొండపల్లి మండలానికి చెందిన జర్నలిస్టు నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువా బొకేతో సన్మానించారు. గోలి శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్రంలో కార్పొరేషన్ పదవి రావడం అభినందనీయమని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు విష్ణువర్ధన్ ,అధ్యక్షుడు దరువుల శంకర్, ప్రధాన కార్యదర్శి చప్పిడి తిరుపతి, రాజేందర్, తదితరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 7 గురు ఎంపిక కావడం హర్షనీయం

**-మండల పిఆర్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్ కుమార్**

**పెద్దేముల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలో 7 గురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని మండల పిఆర్‌టియు అధ్యక్షుడు రాజశేఖర్, ప్రదానకార్యదర్శి నవీన్ కుమార్ అన్నారు. సోమవారం ఎంపిక చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులలో మండల పరిధిలోని ఇందూరు జడ్‌పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు ఏ, ప్రభాకర్‌రెడ్డి, మంబాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ ఉపాద్యాయుడు డి. జైపాల్‌రెడ్డి, పెద్దేముల్ జడ్‌పిహెచ్‌ఎస్ (బాలికల) ఉపాధ్యాయురాలు బి. యశోద, జనగాం యంపియుపిఎస్ ఉపాధ్యాయుడు ఎస్, సోమనాథం, గోపాల్‌పూర్ యంపియుపిఎస్ ఉపాధ్యాయుడు జి, బందెయ్య, పెద్దేముల్ సిపిఎస్ ఉపాద్యాయురాలు జి, వెంకటలక్ష్మి, జడ్‌పిహెచ్‌ఎస్ మంబాపూర్ ఉపాధ్యాయురాలు ఏరుపాక సరితలు ఉన్నారు. ఈ సందర్బంగా మండల పిఆర్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్ కుమార్ మాట్లాడుతూ పెద్దేముల్ మండలానికి ఏడు మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల వారిపై మరింత భాధ్యత పెరిగిందని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయులుగా రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మండల పిఆర్‌టియు శాఖ పక్షాన అభినందనలు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**కడ్తాల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం బాలాజీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రేఖలకుంట తండాకు చెందిన జర్పుల లక్ష్మి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండంగ్ కమిటిజిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ వెంటనే రేఖల కుంట తండాకు చేరుకుని లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులలో మనోధైర్యం కల్పించారు. తదుపరి లక్ష్మి కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టుద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంలిబిచ్య బావోజీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

## అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సిఐటీయు మండల కార్యదర్శి, అంగన్‌వాడి కార్యకర్తలు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 4,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను వెంకటే పరిష్కరించాలని కోరుతు సోమవారం జిల్లెడు చౌదరిగూడ తహసీల్దారు కార్యాలయంలో సిఐటీయు మండల కార్యదర్శి రాయికంటి గోపాల్, అంగన్‌వాడి కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అంగన్‌వాడి కార్యకర్తలను ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వారు కోరారు. లేని యెడల ఈ నెల 11వ తేది నుంచి నిరవదిక సమ్మెకు వెల్లనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు ఊర్మిళ, సుగుణ, వెంకటమ్మ, శోభ, అనూష, మల్లీశ్వర్, సంగీత, అనీస్‌బేగం, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్టు ఆర్థిక సాయం



చౌదరిగూడలో మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ముగ్గురు కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం చేశారు. చౌదరిగూడలో మల్లేపల్లి లక్ష్మి, మక్తాలో కుర్ర లక్ష్మయ్య, ఎల్లమ్మ కాలనీ లోని లహరి వృద్దాశ్రమంలో సరోజలు మృతిచెందారు. ఈమేరకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5,000ల చొప్పున మొత ం రూ.15 వేలు మృతుల కుటుంబాలకు అందించారు. చౌదరిగూడ సర్పంచ్ భైరు రమాదేవి చేతుల మీదుగా వారి కుటుంబసభ్యులకు రూ.5 వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు మంద స్వామిదాస్, గ్రామ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు మంగ, నాయకులు పాలడుగు సందీప్ రెడ్డి, ఏనూతల నాగేశ్, రాణి, మల్లారెడ్డి ట్రస్ట్ ప్రతినిధి వేణుగోవిందుడు తదితరులు పాల్గొన్నారు.

## గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ ప్రోఫెసర్ చైతన్యమోయ్ గంగూలీ, గౌరవ అతిథిగా శ్రీ బాలాజీ శ్రీనివాసన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరు తమ లక్ష్యాన్ని ఏంచుకొని దానిని సాధించే దశగా ముందుకు సాగాలని సూచించారు. అంకిత భావం, క్రమశిక్షణతోనే అత్యుత్తమ విద్యను పోందుతారన్నారు. విద్యార్థులు తమ కమ్యునికేషన్ స్కిల్స్ మెరుగుపరుచుకోవాలని సూచించారు. గురునానక్ కళాశాల వైస్ చైర్మెన్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ విద్యార్థులు తమ నాలుగు సంవత్సరాల కోర్సును విజయవంతంగా పూర్తి చేసి మంచి ఉద్యోగావకాశాలను పోంది తల్లిదండ్రులకు, సంస్థలకు మంచి పేరును తేవాలని సూచించారు. కార్యక్రమంలో మెనేజింగ్ డైరక్టర్ హెచ్‌ఎస్ సైనీ, డాక్టర్ వెంకట్‌రావు, ప్రెన్సిపాల్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, జాయింట్ డైరక్టర్ డాక్టర్ పి. పార్థసారధి, రిషి సాయల్, ఎస్‌వి. రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి సేవలు చిరస్మరణీయం



వీరారెడ్డి విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే

**కడ్తాల్, సెప్టెంబరు 04 ప్రభాతవార్త :** సేవలు చిరస్మరణీయమని రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం ఎక్కవాయి పల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వీరారెడ్డి విగ్రహాన్ని సురేష్‌రెడ్డి, మాజీ డిజిపి మహెందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువాయిపల్లి గ్రామంకోసం ఆయనసొంత భూమిని దానం చేసి ఆ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యాలయాలు, గ్రంథాలయాలు నిర్మించి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. అనంతరం పరమ కర్మయోగి ధర్మకర్త పుస్తకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ జంగం సుగణసాయిలు, వీరారెడ్డి కుటుంబ సభ్యులు అహల్యదేవి, శ్రీపాతి కరుణాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, మొత్యనాయక్, పాలకుర్ల రవికాంత్ గౌడ్, కర్ణాకర్‌గౌడ్, సుమన్, జంగం వెంకటేష్, ప్రజాప్రతినిధులు అధికారులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వివాహ కానుక అందజేత

**యాచారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** మండల పరిధిలోని మంథన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన సపావత్ సక్రి భాషా కుమార్తె స్వాతి వివాహ వేడుక సందర్బంగా సోమవారం ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్ క్వింటా బియ్యం, పట్టు చీరెను వివాహ కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు రమావత్ రాధిక, గ్యార భిక్షపతి, కానుక యాదయ్య, రమావత్ సీతారాం, రాములు, మోత్య, అబ్బనగోని సోమయ్య, రవి. సోమ్లా, సూర్య, మంగు, రాజేష్, గ్రామ యువజన సంఘం నాయకులుబానావత్ కుమార్, అఖిల్ పాల్గొన్నారు.



వివాహ కానుకను అందజేస్తున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్

## మంత్రి మహేందర్ రెడ్డిని కలిసిన ఎంపిడివోలు



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి పట్నం మహేందర్ రెడ్డిని సోమవారం వికారాబాద్ జిల్లా ఎంపిడివోలు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభివృద్ధిలో ఎంపిడివోలు ప్రభుత్వ కార్యక్రమాలను వేగవంతం చేయాలని మహేందర్ రెడ్డి వారికి సూచించారు.

## అభిమానులే నాబలం...బలగం

**-కష్టపడితే కాంగ్రెస్ విజయం తథ్యం**
**-కార్యకర్తలకు వీర్లపల్లి దిశానిర్ధేశం**



ఉమ్మడి మామిడిపల్లిలో ర్యాలీలో వెళ్తున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ సెప్టెంబర్4,ప్రభాతవార్త :**
అభిమానులే నాబలం బలగం అని,కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఒకే కుటుంబంలా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో విజయం మనదేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. నందిగామ మండలం ఉమ్మడి మామిడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానుల కోరిక మేరకు ఆదివారం సాయంత్రం మామిడి పల్లిని సందర్శించారు.కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు జిన్నిగుంట నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీర్లపల్లి పాల్గొన్ని పార్టీ కార్యకర్తలకు పార్టీ బలోపేతం కోసం దిశానిర్ధేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెవెళ్లలో జరిగిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ చరిత్ర సృష్టించబోతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అవలంభించబోయే అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలను మార్చబోతున్నామని పేర్కొన్నారు.అన్నివర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు.ఇక వంద రోజులు కష్టపడితే విజయం మనదేనన్నారు.అనంతరం వీర్లపల్లి తన అభిమానులను సన్మానించారు.ఈ వేడుకల్లోకే సతీష్ ముదిరాజ్ సిప్పి యాదవ్,అనిల్ గౌడ్,ముత్యం రెడ్డి,కిరణ్ గౌడ్,ప్రవీణ్,భిక్షపతి,మహేందర్ రెడ్డి, చిర్ర నర్సింహ్మ,వేణుమాధవ్,మండలంలోని ఆయా గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

**-పలు మార్గాలలో రాకపోకలకు అంతరాయం**



నాగసముందర్ నుండి రుద్రారం వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న తహసీల్దార్ భువనేశ్వర్ ,ఎంపివో ఖాన్

**ధారుర్ సెప్టెంబర్4,ప్రభాతవార్త :**
రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో ఉధృతంగా వాగులు వంకలు మళ్లీ పొంగి ప్రవహిస్తున్నాయి.మండల పరిధిలోని దోర్నాల బ్రిడ్జి,నాగసముందర్ నుండి రుద్రారం వెళ్లే ప్రధాన రహదారి మీదుగా కోట్‌పల్లి ప్రాజెక్టు అలుగు పారుతుంది.దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.సోమవారం తహసీల్దార్ భువనేశ్వర్,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్‌తో కలసి గ్రామాల్లో పర్యటించి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు.ప్రజలు వాగులు,చెరువుల వద్దకు వెళ్లకూడదని తహసీల్దార్ భువనేశ్వర్,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్ హెచ్చరించారు.చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు.ఆయనతో పాటు ఆర్ఐ వీరేష్ ఉన్నారు

## పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

**-కౌన్సిలర్ హంసరాణి**

**మేడ్చల్, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :**
పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించడానికి వెళ్లిన బిజెపి నాయకులను కొట్టించడం ఎంతవరకు సమంజసమని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ హంసరాణి అన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి వెళ్లిన మేడ్చల్ బిజెపి నాయకులను పోలీసులు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రధాన ఎజెండాలో ఒక్కటైన డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేని ప్రభుత్వం అడిగినందుకు బిజెపి కార్యకర్తలను కొట్టి చంపుతున్నారని ఆమె ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఇండ్లులేని నిరుపేదలకే ఇండ్లు ఇవ్వలేని దొంగ ప్రభుత్వం రాష్ట్రంలో దొంగ ప్రభుత్వం కొనసాగుతున్నదని ఆరోపించారు. తొమ్మిదేండ్లు గడిచిపోతున్నా డబుల్‌బెడ్ ఇవ్వలేదు కాని, మళ్లీ ప్రజలలోకి వచ్చి ఓట్లువేయాలని రావడానికి గండిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి పోతే బిజెవైఎం కార్యకర్తలను కొట్టి పడవేసి తొక్కడం ఎంతవరకు కరెక్టు అని ఆమె ప్రశ్నించారు. సిచివాలయం, ప్రగతి భవణం కట్టుకుని వారు ఉంటున్నారు కాని పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వలేని సీఎం కేసీఆర్‌ను మంత్రి మల్లారెడ్డి జై కొట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, జిల్లా కార్యదర్శి హైమారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్‌రెడ్డి, నాయకులు రాఘవరెడ్డి, మల్లేష్ గౌడ్, ప్రవీణ్‌రావు, ప్రేమ్‌దాస్, శివ, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అరెస్టైన బిజెపి నాయకులు

# భారీ వర్షాలతో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సోమవారం సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండుటకు పోలీస్ అధికారులు తమ తమ పోలీసు స్టేషన్ పరిధిలలో వాగులు పొంగిపొర్లే ప్రాంతాలలో బందోబస్త్ ఏర్పాటు చేసుకోవాలని, భారీ వర్షాల సందర్భంగా తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....వాగులు వంకలు కల్వర్టులు పొంగిపొర్లుతున్నందున ప్రజలెవరూ నీటి ప్రవాహాలను దాటడానికి వీలులేకుండా ముందస్తుగా రోడ్డుకు రెండు వైపులా స్టాపర్ కోన్స్ ఏర్పాటు చేసి రోడ్డు బ్లాక్ చేసి పోలీస్ అధికారులు సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేయాలని,అధికారుల సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.రాబోయే రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వారి పరిధిలో ఉండి విధులు నిర్వహించాలని భారీ వర్షాల సందర్భంగా వాహనాలు చెడిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పాడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి,ప్రాజెక్టల పరిసర ప్రాంతాలకు ప్రజలను అనుమతి ఇవ్వవద్దని తెలిపారు.బ్రిడ్జిలు చెరువులు కల్వర్టులపై నుండి వర్షం నీరు పొంగి ప్రమాదాలు జరగకుండా,ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాల ఉధృక్తి గురించి తెలుసుకొని జాగ్రత్తలు పాటించాలని పోలీస్ అధికారులు సంబంధిత అధికారులతో,గ్రామ ప్రజలతో సమన్వయంలో ఉండి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.

**జిల్లా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**
జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,చాలా సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకున్న పాడుపడ్డ ఇండ్లల్లో ఉండకూడదని, వర్షానికి గోడలు నాని కూలి,ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అలాగే పాడుపడడ్డ బావులు,చుట్టూ కంచె లేని బావుల దగ్గర జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.జిల్లాలోని పలు గ్రామాలకు వెళ్లాలంటే వాగులు వంతెనలు దాటవలసి ఉంటుంది కావునా ప్రజలు వరద ఉధృతిని గమనించి దాటలని,భారీ వర్షాల కారణంగా గ్రామాలకు వెళ్లే రోడ్లు, రహదారులు పొలాలకి వెళ్లే బాటలు కొట్టుకోనిపోయే అవకాశం ఉంది కావునా ఎక్కడైనా రోడ్లు,వంతెనలు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడినా పోలీస్ అధికారులకు,సంబంధిత అధికారులకు తెలపాలని,వర్షాల వలన చెరువులు,కుంటలు,వాగులు నీటితో నిండి ఉప్పొంగుతుంటాయి.

వాగులు ప్రమాద స్థాయిలో పరుగులు పెడుతు న్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ప్రజలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారులకు గాని డైల్ 100కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అసోసియేషన్ అభ్యున్నతికి సహకారం .!

**- మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న**
**- అట్టహాసంగా గ్రేన్‌అండ్ సీడ్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం**



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ప్రతినిధులు

**తాండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**
దిగ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ అభ్యున్నతికి తనవంతు సహాకారం అందజేస్తామని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న తెలిపారు. సోమవారం తాండూరు పట్టణంలోని సల్లాగార్డెన్‌లో నూతనంగా ఎన్నుకోబడిన దిగ్రేన్ అండ్ సీడ్స్ మంర్చంట్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎస్.వెంకట్‌రాములు గౌడ్, ఉపాధ్యక్షులుగా బికుమండ్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా పటేల్ కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ భోజిరెడ్డి, కోశాధికారిగా బనకారి కృష్ణ, సభ్యులుగా పటేల్ రాంరెడ్డి, సల్లా దామోదర్, బంటారం సుధాకర్, దినేష్ సింగ్ ఠాకూర్, కట్కం వీరేందర్, మంకాల రవీందర్, రాజేష్ సోని, శంబుని నర్సింలు, జి.మల్లప్ప యాదవ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అథితులు మాట్లాడుతూ.. అసోసియేషన్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అభ్యున్నతికి తన వంతు సహాకారం అందజేస్తామని అన్నారు. తాండూరు గంజ్ అసోసియేషన్ రాష్ట్రంలోనే ఎంతో పేరుప్రఖ్యాతులు గావించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. తాండూరులో రైతులకు, వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహాకారంతో రూ.30కోట్లతో కొత్త మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహాకారంతో గంజ్‌లో పనిచేసే కార్మికులకు, డబుల్ బెడ్‌రూం, గృహాలక్ష్మి పథకాల్లో ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, యాలాల ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, అసోసియేషన్ అధ్యక్షులు నాగారం నర్సింలు, రాధాకృష్ణ, మార్కెట్ కమిటి కార్యదర్శి రాజేశ్వరీ, బీఆర్ఎస్ నాయకులు రొంపల్లి సంతోష్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాపారులు, హమాలీ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపాఫీస్ ముట్టడి..బిజెపి నేతల అరెస్ట్

**-బీఆర్ఎస్, బిజెపి నాయకుల ఘర్షణ..ఉద్రిక్తత**



ఘట్‌కేసర్ యంనంపేట్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, నాయకులు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్, బిజెపి నాయకులు ఘర్షణ పడుతున్న దృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం బిజెపి నాయకులు ముట్టడించడం ఉద్రిక్తతకు దారి తీసింది. అర్హులైన స్థానిక నిరుపేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నాయకులు ముట్టడించారు. యంనంపేట్ చౌరస్తాలో జిల్లా, మండల, మున్సిపాలిటీల నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకొని నినాదాలు చూస్తే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్, పోచారం ఐటీ కారిడార్ ఇన్‌స్పెక్టర్లు మహేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డిలు సిబ్బందితో క్యాంపాఫీస్‌కు వెళ్లే రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు, ఇనుప కంచెలను వేయించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయమే బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడ మహిపాల్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రధానకార్యదర్శి బొక్క రవీందర్‌రెడ్డిలు ఎమ్మెల్యే ఆఫీస్‌కు చేరుకొని భవనంపై బిజెపి జెండాను ఎగురవేశారు. పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని నాచారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బిజెపి మేడ్చల్ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి.తిరుమల్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యురాలు హైమారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమాన్, మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావు, పోచారం అధ్యక్షులు సురేశ్‌నాయక్, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు పవన్‌రెడ్డి తదితరులు ర్యాలీగా బారికేడ్లలను దాటుకుంటూ వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. కొందరు నాయకులను అదుపులోకి తీసుకోగా మరికొందరు పరుగులు తీస్తూ క్యాంపు కార్యాలయానికి దూసుకువెళ్లారు. పోలీసులు నిలువరించే ప్రయత్నం చేయగా నాయకులు ఎమ్మెల్యే ఆఫీస్ మెట్లపైన బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు అచ్చిని నర్సింహ్మా, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు-కౌన్సిలర్ మహేశ్, పీర్జాదీగూడ ఎంసీ అధ్యక్షులు అనిల్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థ, మండల ప్రధానకార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, అజయ్, బసవరాజ్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, గిరి, రఘు, రావుల శ్రీకాంత్, విక్రాంత్‌రెడ్డి, పల్లె శివ, సురేంద్ర, సుధాకర్‌రెడ్డి, నరేశ్, నరేందర్‌రెడ్డి, ఉదయ్, అనిల్, పవన్‌గౌడ్‌లు నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు ఆఫీసును ముట్టడించిన నాయకులను అదుపులోకి తీసుకొని మేడిపల్లి, ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా డౌన్‌డౌన్ అంటూ బిజెపి నాయకులు నినాదాలు చేయగా ఆఫీస్ లోపల ఉన్న ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట మాజీ డైరెక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు బర్ల హరిశంకర్, పల్లె విజయ్‌గౌడ్‌లు వచ్చి బిజెపి నాయకులతో వాగ్వివాదానికి దిగడంతో తోపులాట జరిగి ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో పోలీసులు ఇరువర్గాలను అదుపుచేసి బిజెపి నాయకులను బయటకు పంపి గేటు మూసి వేశారు. బీఆర్ఎస్ నాయకులు పోలీసుల మందు తమపై దౌర్జన్యం చేసి బూతుమాటలు తిడుతూ దాడికి పాల్పడ్డారని మండల బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు వాపోయారు.

## గాడిబాయి శివాలయంలో అన్నదానం



ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కౌన్సిలర్

**కొడంగల్,సెప్టెంబర్ 4ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణ శివారులోని పురాతన దేవాలయం గాడిబాయి శివాలయంలో సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రాణమాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో శివుడికి అర్చకులు కిట్టుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత నెలరోజులుగా వర్షాలు లేకపోవడంతో ఆందోళనలో ఉన్న రైతులు ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని 2వ వార్డు గాడిబాయి శివాలయంలో రైతులతో కలసి పూజలు నిర్వహించారు.అంతేగాక ఆలయలంలో వర్షం కోసం అఖండ భజనలతో పాటు మున్సిపల్ పరిధిలోని అన్ని ఆలయాల్లో రైతులు పూజలు నిర్వహించారు.శ్రావణ మూడవ సోమవారం కావడంతో పాటు ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తు ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్య క్రమాన్ని చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు

**కొడంగల్,సెప్టెంబర్ 4ప్రభాతవార్త**
విద్యుత్ షాక్ తగిలి రైతుకు చెందిన ఎద్దు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని పెద్ద నందిగామ గ్రామంలో చోటుచేసుకుంది.సంఘటనకు సంభందించి బాధిత రైతు కథనం మేరకు..గ్రామానికి చెందిన రైతు షఫీకి చెందిన ఎద్దు సోమవారం విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతిచెందిందని రైతు వాపోయాడు.వ్యవసాయమే జీవనాధారంగా జీవనం కొనసాగిస్తున్న తన ఎద్దు మృతిచెందడంతో సుమారు 60వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు.

## కాంగ్రెస్‌లోకి చేరిన బిఆర్ఎస్ నాయకులు



రాంమెహన్‌రెడ్డి సమక్షంలో చేరిన నాయకులు

**దోమ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.**
మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. దోమ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు తమ నాయకునికి ఎమ్మెల్యేగా పోటిలో లేక పోవడంతో పాటు టికెట్ ఇవ్వక పోవడంతో నిరాశ చెందారు.ఈ విషయంపై తమకు న్యాయం జరగది గ్రహించి పార్టీ మారెందుకు సిద్దమయ్యారు.సోమవారం నాడు దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డితో వెళ్ళి పర్గి మాజి ఎమ్మె ల్యే రాంమెహన్‌రెడ్డిని కలిశారు.దోమ ప్రాథమిక పాఠశాల చైర్మెన్ గౌస్,కోట్ల యాద య్యగౌడ్,మల్కపురం క్రిష్ణ,అచ్చుకట్ల మహబుబ్,అచ్చుకట్ల వాజిద్,బుక్క హర్షద్,కటికె జాంగీర్,ముస్తఫా, బందెల్లి సలీంలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాంమెహన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా వేశారు.ఈ కార్యక్రమంలో దోమ మాజి సర్పంచ్ రాంచంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి రమేశ్‌గౌడ్,పాల్గోన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా తాహేర్ అలి ఎంపిక

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
మహరాజ్‌పేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి తాహేర్ అలి 2023 విద్యా సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గత 13 సంవత్సరాల నుంచి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విద్యార్థులకు సేవలు అందిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో పలు కీలక బాధ్యతలు చేపట్టి, సిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2015లో మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా, 2016లో జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డును పొందారు. అలాగే 2022లో మన ఊరు మనబడి కింద ఉత్తమ పాఠశాల అవార్డును పొందారు. ఇప్పుడు రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో తాహేర్ అలికి సన్మానం చేస్తున్నారు.

## అరుణోదయ యువజన సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలి

**-ఎంపి రంజిత్‌రెడ్డిని కోరిన సంఘం సభ్యులు**



చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానిస్తున్న అరుణోదయ యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి అరుణోదయ యువజన సంఘం ఆధునాతన సౌకర్యాలతో కూడిన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం నూతన కమిటీ ప్రతినిధులు చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని కోరారు. సంఘం అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం సభ్యులంతా కలిసి సోమవారం ఎంపి రంజిత్‌రెడ్డిని కలిశారు. ఈ నెల 6వ తేదీనర నిర్వహించనున్న కబడ్డీ పోటీలు, ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు తమ సంఘ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు వై.ప్రకాష్, వైస్ చైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు గోపాల్‌రెడ్డి, సాత ప్రవీణ్‌కుమార్, పార్శి బాలకిష్ణ, రఘునందన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భరత్‌రెడ్డి, క్లబ్ సభ్యులు రంపాల్, మోహన్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్, సంతోష్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, సురేష్, విక్రమ్‌రెడ్డి, నాగి, అభిలష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ, మండల పరిషత్‌లో పద్మలత సేవలు శ్లాఘనీయం



ఘట్‌కేసర్ మండల పరిషత్ సూపరింటెండెంట్ పద్మలత దంపతులను సన్మానిస్తున్న మేడ్చల్ జడ్పీ సీఈఓ దేవసహాయం, డీపీఓ రమణామూర్తి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
36 సంవత్సరాల పాటు జడ్పీ పాఠశాలలు, మండల పరిషత్‌లో పద్మలత సేవలు అందించి మంచి గుర్తింపు పొందారని మేడ్చల్ జడ్పీ సీఈఓ బి.దేవసహాయం పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సూపరింటెండెంట్ ఏ.పద్మలత స్వచ్ఛంధ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా పద్మలత రఘురాం దంపతులను జడ్పీసీఈఓ దేవసహాయం, డీపీఓ రమణామూర్తి, డిప్యూటీ సీఈఓ సరిత, ఘట్‌కేసర్, మూడుచింతలపల్లి ఎంపిడిఓలు అరుణ, వాత్సల్యదేవి, ఎంపిఓ నందకిషోర్, పంచాయతీ కార్యదర్శులు, జడ్పీ, ఎంపీ సిబ్బంది శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు, కానుకలు అందజేసి వీడ్కోలు పలికారు. ఎదులాబాద్ జడ్పీస్కూల్‌లో 7 సంవత్సరాలు, ఘట్‌కేసర్ ఎంపీపీ కార్యాలయంలో 13 సంవత్సరాలు మొత్తం ఘట్‌కేసర్ మండలంలో రెండు దశాబ్దాల పాటు పద్మలత పనిచేశారని తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో అధికారుల ఆదేశాలు పాటిస్తూ అందరి మన్ననలు పొందారని ఆమె అందించిన సేవలను అధికారులు, కుటుంబసభ్యులు కొనియాడారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ సూపరింటెండెంట్ దర్శన్, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, ఏఈ వెంకట్‌రెడ్డి, గ్రామకార్యదర్శులు, బిల్‌కలెక్టర్లు, పద్మలత కుటుంసభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు మైనార్టీ బంధు చెక్కులు పంపిణీ



కోట్‌పల్లి మండల కేంద్రంలో మైనార్టీ బంధు కింద లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, సీనియర్ నాయకులు పతాంగె పాండు

**కోట్‌పల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**
కోట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఆరుగురికి మైనార్టీ బంధు కింద లబ్దిదారులకు సోమవారం నాడు తాండూర్‌ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మండల సీనియర్ నాయకులు పతాంగె పాడు చేతుల మీదుగా మైనార్టీలకు చెక్కుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంజరిగిందన్నారు. దళితుల కోసం దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కేదక్కుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు అన్వర్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా, కోఆప్షన్ మెంబర్ ఎండి ఆహ్మద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిల్‌కుమార్ నాయకులు ఉప్పరి నారాయణ, గ్రామ కార్యదర్శి సుశీల్‌కుమార్,యువ నాయకులు దినేష్ కుమార్ మైనార్టీ గ్రామ పెద్ద మసీయోద్దిన్, గడ్డం అనిల్, ఎండి ఇక్బాల్, సిద్ధి ఉదయ్‌కుమార్, పర్వేజ్, తదితరులు పాల్గోన్నారు.

## మేడ్చల్ ఐటిఐలో 11న అప్రెంటిస్‌షిప్,జాబ్ మేళా

**మేడ్చల్, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :** మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 11న నిర్వహిస్తున్న అప్రెంటిన్‌షిప్ మేళా, జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మేళాలో ఎంఎన్‌సి కంపనీలు ష్నైడర్ ఎలక్ట్రిక్, మేథా సర్వోడ్రైల్స్, లింక్‌వెల్ టెలిసిస్టమ్స్, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్, హెచ్‌బిఎల్ పవర్ సిస్టమ్స్, రాణె ఇంజన్ వాల్వ్, టాటా కాఫీ, మెఘా ఇంజనీరింగ్‌తో పాటు 30కి పైగా కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. అంతే కాకుండా ఐటిఐ ఫిట్టర్ పాసైన వారికి విదేశాలలో అసిస్టెంట్ మెషిన్ ఆపరేటర్ ఉద్యోగావకాశాన్ని కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపనీ (టామ్‌కామ్) పాల్గొంటుందని పేర్కొన్నారు. 11న నిర్వయించే ఈ ఈ మేళాలో కోపా, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్, టర్నర్, మెషినిస్ట్, డీజిల్ మెకానిక్, మోటర్ మెకానిక్, వెల్డర్, సివిల్, రిఫ్రిజిరేషన్ అండ్ ఏసితో ఇతర ట్రేడ్‌లు పూర్తి చేసిన ట్రైనీలకు విద్యార్హతలను బట్టి అప్రెంటిస్‌షిప్, జాబ్ అవకాశాలున్నాయని తెలిపారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర అవసరాల కోసం 9963729969, 9985490144, 9912953263 నంబర్లలో సంప్రదించాలని కోరారు.